# "నా బాధ"

—రేగోటి హరిశంకర్ గౌడ్

ఇంటి ముందు ఇల్లు. రోజు కనీసం ఒక్కసారైన "గీత"ను చూస్తూ నేవుంటూ, కాలేజీకెళ్ళేప్పుడు కారులో నైనా, Gardan లో నైనా, అసలు చూడనిరోజ లేదేలేదు ఒకరోజు నేను బజారెళ్ళి కూరగాయల బుట్ట చేతితో పట్టుకొని వస్తున్నాను గీత, తనూ అప్పుడే వీధి మెట్లు దిగింది నేను మా ఇంటి మొదటి మెట్టుపై కాలుంచా. వెనుకనుండి ఏదో మధురకంఠం. ఆకంఠం ఆకాశాన్ని కరిగించెలా ఉంది మెల్లగా తలను వెనుదిప్పాను నా వైపు చూసి మళ్ళీ అంది "ఏమండీ మా తమ్ముడు బజార్లో కనిపించాడా?" ఎప్పుడూ లేంది ఆరోజే క్రొత్తగా పలుకరించేసరికి– నావళ్లు జలదరించి ఏమిమాట్లాడాలో తోచలేదు ఏలాగో ధైర్యం తెచ్చుకొని మాట్లాడుదామనేసరికి తనూ వెళ్ళిపోయింది.

నిజం చెప్పాలంటే ఆమెను గూర్చిన ఆలోచన నాలో ఆరోజే- అప్పుడే కల్గింది వెళ్ళే ఆమెను వెనుక నుండి చూశాను మైమయిపోయిందేమో పాపం– చకచక సాగుతున్నాయి కాళ్ళు దేవకన్య నడిచిపోవుచున్నట్లు కాళ్ళకున్న గజ్జెలుపట్టాలు గల్ల్ గల్ల్ మంటున్నాయి తగినట్టుగా నాట్యం చేస్తుంది నడుము. ఈవింతచూచి ముసిముసినవ్వులు విసురుతున్నాయ్ ఆమె నల్లనిజెడలోని తెల్లని మల్లెలుకు, ఏదో అదుపులేని ఆశ రేకెత్తింది నాలో, ఇంతలో ఇంట్లోంచి అమ్మగారి కేకలు– ఒరేయ్ మైమయిపోతుంది ఎప్పుడో వచ్చినవాడివి ఇప్పటివరకు ఆమెట్లపైనే ఏంచేస్తున్నావురా?

★ ★ ★

కాలేజీకెళ్ళానే గాని మనసంతా ఎక్కడోవుంది గాలిలో తేలియాడుతుంది ఆలోచన సాయంత్రం ఎప్పుడవుతుందా అని గడియారంవంక అప్పుడప్పుడు చూస్తున్నాను ఒకేకాలేజి అయినా బాగుండుననిపించింది. తను వెళ్ళే కాలేజి వేరు నేను వెళ్ళే కాలేజి వేరు.

సాయంకాల సమయం సూర్యుడు అస్తమిస్తున్నాడు, పిల్లవాయువులు తీక్షణంగా వీచుచున్నాయి. ఆమె వాళ్ళ గుమ్మంలో నిలబడి టీ త్రాగుతుంది అప్పుడే నా ప్రాణమిత్రుడు విష్ణు వచ్చాడు. వాడికి చెప్పకుండా ఎలాంటి విషయాలయిన దాచలేను. వాడుకూడ వాళ్ళింట్లో జరిగే ప్రతివిషయం నాకు చెప్పేవాడు కాని దాచేవాడుకాదు. వాడికి ఆమెను చూపించాను నల్లని కురులు, హంసలాంటి కన్నులు, చంద్రబింబమువలే కళకళలాడుచున్న ఆమెముఖము, కోకిలవలె పాడగల ఆమె మృదుమధుర కంఠము, మయూరములాంటి ఆమె నడకలు, ఆమెగూర్చిచెబుతూ విష్ణువంక చూశాను వాడూ నావంక అదోలా చూస్తుఅన్నాడు ఆ అమ్మాయిని వలలోవేసుకోవడం చాల కష్టమనుకుంటానురా! అమ్మాయి మరి చాలమంచిదిలావుంది," "ఏర ... ఇప్పుడేమన్నానని ఊరికే అపార్థం చేసుకొంటున్నావు, విష్ణు మెల్లగా "ఏరా కథరక్తి కట్టిస్తావా?" అన్నాడు.

రోజులు దొర్లుతున్న కొద్ది ఆమె పరిచయం నభివృద్ధి చెందించుకోవలెననే కోర్కె బయలుదేరింది నాతో ఏదయినా ప్రతిరోజూ మాట్లాడించి చూద్దామనే భావన వస్తుందిగాని గుండె దిటవు లేదు, చెప్పలేని ఆవేశముతో పరవళ్ళు త్రొక్కుతుంది నా మనసు. గీత నాదవుంటే బాగుండును. ఏచీకూ చింత లేకుండ కలకాలం హాయిగా జీవించేవాళ్ళం

క్షణాలు,నిముషలుగంటలురోజులు వారాలు, నెలలుకూడాగడుస్తున్నాయ్ కాలం నాకోసం ఆగడంలేదు. నా ఈ వేదనకోర్కె తీర్చేవారెవరు. నా మనసు మనస్సులోలేదు. నా ఇష్టమొచ్చినట్లు తిరిగాను, కాని నా మనస్సు కుదుటపడడంలేదు. అప్పటికే మధ్యాహ్నం అయింది. నెత్తి చురచురకాలుతోంది. దప్పికేస్తోంది, గబగబ యింటికి వచ్చి ఒక గ్లాస్ నీళ్ళుత్రాగి. మంచంపై పడుకొన్నాను. కలలో "గీతకు పరీక్షలు వచ్చినట్లు; పరీక్షలయిన తర్వాత వాళ్ళ యింటి వారందరు మైసూర్ ట్రాన్స్‌ఫర్ అయినట్లు– చటుక్కున మేలుకైయింది. లేచి కూర్చున్నాను.

సాయంత్రం విష్ణువచ్చాడు మధ్యాహ్నం కలలో వచ్చిన విషయమంతా చెప్పాను. అంతా విని, విష్ణు- దానికే అంత తొందరపడుతు చెప్పుతావేరా, B.A. పరీక్షలు ఇంక నెల రోజులున్నాయిగా! అంతవరకు ఏదైనా ఆలోచించు– అంటు ఏదో కాలేజీలో జరిగినవిషయం చెప్పుకుపోతున్నాడు.

జీవంలేని మనిషిలా కృశించి పోతున్నాను. ఒరోజు మా ఇంటిలో సత్యనారాయణవ్రతం జరిగింది. గీతవాళ్ల అమ్మాగూడ వచ్చింది. కాసేపు

[ తరువాయి 12వ పుటలో ]

( 8వ పుట నుండి )

కూర్చొని వెళ్ళిపోయేముందు నాతో అంది" B.A. పరీక్షలటగా, మీఅమ్మా యికి రానివి చెప్పుతుండు బాబు, అమ్మాయి అడగడానికి సిగ్గుపడ్తుంది" అంది నేను సరేనన్నానే గాని, సంతోషంతో ఏలాచెప్పాలి! అసలెలా మాట్లాడించాలానని తికమకపడాను, కృశించి పోతున్న నాలో అమృత జల్లు కురిసేట్లయింది, ఆవేళ పౌర్ణమి తెల్లని వెన్నెల సాగర కెరటాలు ముత్యాల యిసుకలో ఆడుకుంటు న్నాయి. వాటిని చూస్తూ ప్రశాంతముగా నిద్రపోయాను.

ఎర్రని అరుణరుత కిరణకాంతులతో తెల్లారింది. నేను టీ త్రాగి నా Reding Room లో కూర్చొని ఏదో ఒక పుస్తకము చదువుకొంటున్నాను, ఇంతలో కొన్ని పుస్తకాలేవో పట్టుకొని లేడిపిల్లాల బెదురు బెదురుగా మా ఇంటి కొచ్చింది గీత. మా అమ్మచూపించింది, మరి మా అమ్మ ఆమె పని మీద ఆమె పడింది. మయూరము నడుస్తున్నట్లు మెల్లగా అడుగులో అడుగు వేస్తు నా రూమ్‌లోనికి వచ్చింద. నేను అప్పుడికే ఏవో లెక్కలు చేస్తూనట్లు నటించాను. ఆమె అంది. "ఏమండీ సైన్స్ చెప్పుతారా"? నేనేం చెప్పాలో నాకే తెలిలేదు.

రోజూ పాఠాలు చెప్పడం అర గంటయిన, మేము మాట్లాడుకునేది అరగంటకన్న ఎక్కువే, అప్పటికే బోరు కొట్టేది ఆమెకు, నేను ఆమె గూర్చి వర్ణించుతుంటే సిగ్గుతో తలవంచుకొనేది క్రొత్తలో, ఓరోజు పోవోయ్ అని ఛుజంపట్టి నెట్టేది

రానే వచ్చింది జూన్ మాసం, పరీక్షలు పదవ తేదినాడున్నాయ్, ఒకరోజు అన్నాను" మీరు పరీక్షలు అయిపోగానే మైసూర్ వెళ్తారా? అని, తను కిలకిలనవ్వి "ఏం, ఇంకా వుండమంటావు" ఉండమంటే ఉంటారా అందామనుకున్నా మాట పెదవిదాటి బయటికి రాలేదు.

వారంరోజులో అన్ని పరీక్షలయిపోయినయ్, నాల్గుగంటలకు గీత మాయింటికి వచ్చింది. నేను ఏదో ఆలోచిస్తూ వుండడంచూచి ఎక్కువగా ఏమి మాట్లాడించలేదు. "గీత నీతో ఒక ముఖ్యవిషయం మాట్లాడాలి. రేపు మధ్యాహ్నం మాయింటికి రా" అన్నాను రేపు ప్రొద్దున మేము ఊరెల్లి పోతున్నాము అది చెప్పేందుకే వచ్చానండి అన్నట్లు నాకళన జయ్ అవుతుంది, లేక ఇదికూడ ఒక కళేనా అనిపించింది. నిజంగా రేపు మీరు ఊరినుండి వెళ్ళిపోతారా అన్నాను. తప్పకుండా పోవలసివచ్చింది అంతే గాక మానాన్న జూన్ 30వ తారీకునా పెండ్లి నిర్ణయించారు. నా పెండ్లిగూర్చినైన తప్పకుండ మా ఊరు వెళ్ళవలసివస్తుంది. నిలువెల్ల చమటలు పోసింది నా శరీరము, కాళ్ళు వణుకుతున్నాయ్ ఎందుకో, ఆమెతో ఏమీ మాట్లాడాలి నాకే తోచడంలేదు. కండ్లు వూడి క్రింద పడినంత పనయింది. ఏకమంచం మీద అలాగే పండుకొన్నాను. గీత ఎప్పుడుపోయిందో నాకు తెలియదు కాని నాప్రక్కన ఓ ఉత్తరం పెట్టి వెళ్ళినది, అందులో మేము రేపు ప్రొద్దున 10-30 గంటలకు బస్ డిపో వెళ్తామ్, నీవు తప్పని సరిగా కలుసుకోవలసింది అన్నట్లు వ్రాసింది.

మర్నాడు ప్రొద్దున బస్ డిపో వరకూ నేనూ వెళ్ళాను. నావెంబడి విష్ణునుగూడ తీసికెళ్ళాను. మా కంటే ముందు వచ్చారు వాళ్ళ యింటివారందరు బస్ 11 గంటలకున్నట్లుంది. వాచీవైపు చూచుకొన్నాను పదిముప్పయి అయింది ఇంక అరగంట ఆలస్యం వుంది. అందాక ఏమైన మాట్లాడుదామనుకున్నాను నా బాధను వివరించి విన్నవించుకొన్న ధైర్యం నాకు లేకపోయింది. విష్ణు మధ్య మధ్య ధైర్యం ఇస్తూనే వున్నాడు ఏదో మాట్లాడు అని చెబుతున్నాడు. ఏమి మాట్లాడాలి నాకు తెలియడం లేదు. గీతే వచ్చి ఏమండి బీజీగున్నారు అంది. ఏం లేదుగాని, మీరు మీఊరు వెళ్ళిన తర్వాత నన్ను మరచిపోతారేమోనని, సరే మరచిపోతే మరచిపోయారు గాని నీ శుభలేఖ పంపడం మరవకండీ అన్నాను. అంతలో బస్ వచ్చేసింది. సరే వస్తానండి అంటు కండ్లనుండి నీరు కార్చింది. నాకుగూడ ఆమెను

[తరువాయి 10 వ పుట]

జాతి జాగృతికి
జీవన సాఫల్యానికి
ఉజ్జీవన
(మానవాభ్యుదయ పరమైన)
మాసపత్రిక
చదవండి, చదివించండి
సంవత్సరచందా : రు 10 లు
విడిపత్రిక ఒక రూపాయి
వివరములకు :
ఉజ్జీవన, 79 మెహిదీపట్నం
హైదరాబాదు-28




* ఏమిటి వదినా విశేషాలు

* ఏముంది వదినా విజయవాడలో ఇళ్ళు తగలబడ్డాయి కదమ్మా ఒదినా లక్షల ఆస్తి నష్టమయి పోయింది ఒదినా!

అయితే విజయవాడలో అగ్నిమాపక దళాలు ఉన్నాయికదా ఒదిన అవి ఏమి సహాయపడలేదా ఒదినా!

అవి చాలక హైదరాబాదు నుంచి గూడ వచ్చినయ్యి వదినా!

* అయితే ఇంతనష్టం ఎందుకు అయ్యింది ఒదినా?

* హైదరాబాదునుంచి వచ్చిన ఫైర్ ఇంజన్లు రెండు దోవలోనే చెడిపోయినయి ఒదినా.

* అయితే వాటివల్ల ప్రయోజనమే లేక పోయిందా ఒదినా.

* అందుకే అన్నారు అయ్యవచ్చేదాక ఆదివారం అగుతుందా అని.

(12 వ పుట నుండి )

పట్టుకొని ఏడ్వాలనిపించింది ఇంతలో వాళ్ళమ్మతొందరగారా వే ఆలస్యమౌవుతుంది అంది గీతబాధగా వెళ్ళి బస్సులో కూర్చుంది. బస్సుకదిలేముందువాళ్ళమ్మ సెలవస్తాంబాబు" అంది. సరే వెళ్ళండి అంటూ ఒకసారి కన్నురెప్పలు వాల్చకుండా గీతను చూచాను బసు కదిలి పోతుంది నేను విష్ణుఇంటికితిరిగొచ్చాం

జూన్ ఇరవై ఆరవతోజు గీత శుభలేఖవచ్చింది శుభలేఖ చింపేసరికి మల్లెపూవ్వులు క్రిందపడ్డాయి. నా జీవితం గూడ రాలిపోయిన మల్లెపువ్వైయింది అనిపించింది. వధూవరులకు శుభాకాంక్ష లందజేస్తు గ్రీటింగ్స్ మాత్రం పంపాను

ఒక సంవత్సరము తర్వాత ఆంధ్ర యూనివర్సిటీ డబల్ యం ఎ ఫైనల్ చదువుతున్నాను. మా స్నేహితుణ్ణి పంపించేందుకు ఒకరోజు స్టేషన్ కెళ్ళాను బండి యింకా రాలేదు ప్రయాణీకులు రైలుకోసం ఎదురుచూస్తున్నారు ఇంకఅలశ్యంవుంటేల టుమా స్నేహితుడు కాఫీ త్రాగుదామని క్యాంటీన్ లోనికి వెళ్ళాం క్యాంటీన్ లో కప్పులు కుప్పలు ఉన్నారు జనం, ఇద్దరం కాఫీ త్రాగినాము, మా స్నేహితుడు సిగరెట్టు కాల్చుతున్నాడు, నేను వెళ్ళి ఓమూలబెంచీపై కూర్చున్నాను. నా ఎదుట ఎవరో ముఖానికి పేపర్ అడ్డుపెట్టుకొని చదువుతుంది. నా రాకకు అడ్డుదీసిచూచింది. గీత! ఆశ్చర్యంగా చూస్తూన్నాను.

తనూ నన్నుచూస్తూ ఎదురుగా నున్న నవల తీసియిచ్చింది, ఆనవల తీసికొని చదువలేదు అలాగే చేతిలోపట్టుకొని చూస్తూన్నాను కొంత సేపయిన తర్వాత ఏవేవో మాట్లాడుకొంటున్నాము, అంతలో ఒకతను సిగరెట్టు కాలుస్తూ వచ్చాడు. ఆ మొఆతన్ని తనభర్తగాపరిచయంచేసింది అతడు నాకంటె అందగాడు, కండ్లకు నల్లనిఅద్దాలు, నల్లని కోటు, నల్లని ఫ్యాంట్, తెల్లనిబూట్లు, వేసుకొని ఉన్నాడు, నా స్నేహితుడు అప్పుడే వచ్చాడు. వాణ్ణి వాళ్ళకు పరిచయం చేద్దామనుకొన్నాను, ఇంతలో రైలు వచ్చింది. వారిద్దరు రైలు ఎక్కినారు. వాళ్ళతోపాటు నా స్నేహితుడు కూడ ఎక్కాడు. రైలు కదిలింది. ఛాల్లరిన నాబాధ మళ్ళీ పగవళ్ళు త్రొక్కుతుంది నాబాధ ఎవరికి చెప్పం. అక్కడ విఘ్నం అయినలేదు. ★

# నీవు!

ఏ. సూర్యప్రకాశ్

నీ కన్నులలోన
మధువుంది
నీ పెదవులలోన
సుధ వుంది
నీ వయస్సు
పదునారేండ్లు
నీ మనస్సు
అమృతభాండం
నీ యశస్సు
ఆ చంద్రార్కం
నా తపస్సు
నీ కోసం